తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
02 అక్టోబర్ 2026




# గడువు దాటితే గ్యాస్ భారం

**ఈ-కేవైసీ పూర్తి చేయని వినియోగదారులకు రాయితీ కోత?**
**జిల్లాలో ఇంకా వంద శాతం పూర్తికాని ప్రక్రియ**
**ఈ నెల 30 తో ముగిసిన గడువు**

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** వంటగ్యాస్ వినియోగదారులకు ఈ-కేవైసీ గడువు నేటితో ముగియనుండటంతో ఆందోళన నెలకొంది. జిల్లాలో ఇప్పటికీ వంద శాతం ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తికాకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ-కేవైసీ పూర్తి చేయని వారికి గృహవినియోగ గ్యాస్ రాయితీ నిలిచిపోతుందనే ప్రచారంతో వినియోగదారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు.

**రెట్టింపునకు మించి గ్యాస్ భారం...**

గృహవినియోగ గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం రూ.1,030 ఉండగా, వాణిజ్య సిలిండర్ ధర రూ.2,385గా ఉంది. ఈ-కేవైసీ చేయకపోతే రాయితీ కోల్పోవాల్సి వస్తుందనే ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. అయితే ఈ-కేవైసీ పూర్తి చేయని వారందరికీ రాయితీ నిలిపివేస్తారనే విషయంపై అధికారిక స్పష్టత అవసరమని పలువురు పేర్కొంటున్నారు.

**ఐదేళ్లుగా సూచిస్తున్నా....**

గ్యాస్ రాయితీ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చమురు సంస్థలు గత కొన్నేళ్లుగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని వినియోగదారులకు సూచిస్తున్నాయి. ఆధార్ వివరాలు నవీకరించకపోవడం, ఆధార్ కేంద్రాల వద్ద రద్దీ, గ్యాస్ ఏజెన్సీల వద్ద తగిన అవగాహన లేకపోవడం వంటి కారణాలతో చాలా మంది ఈ ప్రక్రియను పూర్తి చేయలేకపోయారు. దీంతో జిల్లాలో ఈ-కేవైసీ ప్రక్రియ ఇంకా వంద శాతం కాలేదని తెలుస్తోంది.

**ఇంటివద్దే ఈ-కేవైసీకి అవకాశం...**

ఈ-కేవైసీ పూర్తి చేయని వినియోగదారులు తమ గ్యాస్ ఏజెన్సీలను సంప్రదించవచ్చని, ఏజెన్సీలకు వెళ్లలేని వారికి సిలిండర్ డెలివరీ చేసే సిబ్బంది ద్వారా కూడా ఈ-కేవైసీ చేసుకునే అవకాశం




కల్పించినప్పటికీ వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు.
అంతేకాకుండా ఆధార్ ముఖ గుర్తింపు అనువర్తనం ద్వారా ఇంటివద్దే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చనీ ప్రతి వినియోగదారుల చరవాణులకు సంక్షిప్త సందే శాలు, వాట్సాప్ ద్వారా పంపిన లింకుల ఆధారం గా కూడా వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ జిల్లావ్యాప్తంగా పూర్తిస్థాయిలో వినియోగదారులు కేవైసీ చేయలేకపోవడం విచరకరం.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా కలెక్టర్ నమోదు



**వనపర్తి అక్టోబర్ 1 (జనంసాక్షి):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తన ఓటరు నమోదుకు సంబంధించిన ఫారం-18ను గురువారం ఆర్డీఓ సుబ్రహ్మణ్యంకు సమర్పించారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు.
భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన గ్రాడ్యుయేట్లు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ అగ్నిమాపక శాఖ
## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

- **కంటిన్యూషన్ ఆర్డర్లు జారీ చేసి.. పెండింగ్ జీతాలు చెల్లించాలి**
- **మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావుకు ఉద్యోగుల వినతి**



**మెదక్ టౌన్, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న స్వీపర్, కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ ఉద్యోగులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు.
ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న తమకు 2024-26 కాలానికి సంబంధించిన తెలంగాణా ఆర్థిక శాఖ నుంచి కంటిన్యూషన్ ఆర్డర్లు ఇప్పటివరకు జారీ కాలేదని వారు మెదక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గత కొంతకాలంగా విధులు కొనసాగించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.
మిగతా 7లో..

## ఉదండపూర్ ఆర్‌అండ్‌ఆర్ సమస్యల పరిష్కారానికి చర్యలు

**సర్పంచులు గ్రామసభలు నిర్వహించి ప్లాట్ల కేటాయింపు వేగవంతం చేయాలి:కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1 (జనంసాక్షి):** ఉదండపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితుల పునరావాసం, పునర్నిర్మాణం (ఆర్‌అండ్‌ఆర్) సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డితో కలిసి గురువారం సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో వల్లూరు, ఉదండపూర్ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఆర్‌అండ్‌ఆర్‌కు సంబంధించిన సమస్యలు, పరిహారం, పునరావాస ప్రక్రియపై అధికారులు వివరాలు అందించారు.
ఉదండపూర్, వల్లూరు, పోలేపల్లి, ఒంటిగుడిసె, శామగడ్డ తండా, చిన్నగుట్ట తండా, తుమ్మలగుట్ట తండా, రేగడిపట్టి తండాల్లో నిర్వాసితులను గుర్తించి భూ పరిహారం అవార్డులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయా గ్రామాల్లోని ఇళ్లను కూడా గుర్తించి నోటిఫై చేసి అవార్డులు జారీ చేయడంతో పాటు దాదాపు అన్ని పరిహారాలు చెల్లించినట్లు వివరించారు.
ఇప్పటివరకు సుమారు 99 శాతం భూసేకరణ అవార్డులు పూర్తయ్యాయని కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. భూసేకరణ, ఇళ్ల ప్యాకేజీ, ఇళ్ల స్థలాలకు సంబంధించి ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తాలను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. మిగిలిన ఒక శాతం లబ్ధిదారుల సమస్యలను కూడా వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఆర్‌అండ్‌ఆర్ లేఅవుట్లలో కేటాయించిన ప్లాట్లలో ఇళ్ల నిర్మాణానికి వీలుగా సర్పంచు


మిగతా 7లో..

లు వెంటనే గ్రామసభలు నిర్వహించి ప్లాట్ల కేటాయింపు, అవసరమైన తీర్మానాలు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామసభ తేదీ, ప్రదేశాన్ని ప్రజాప్రతినిధులతో చర్చించి త్వరగా ఖరారు చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఫిర్యాదులను క్రమబద్ధంగా స్వీకరించి ప్రతి కేసుకు లిఖిత పూర్వకంగా స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.
ప్రతి 15 రోజులకు ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశమై పెండింగ్ సమస్యలపై సమీక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుద్ధ్యం, శ్మశానవాటిక, ఖబరస్తాన్ తదితర మౌలిక వసతుల అవసరాలను ముందుగానే గుర్తించి చర్యలు చేపట్టాలని సూచించారు.

**15 రోజుల్లో సమస్యల పరిష్కారానికి కృషి...**

ఆర్‌అండ్‌ఆర్ సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగంతో కలిసి పనిచేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. సర్పంచులు గ్రామసభలు త్వరగా నిర్వహించి 15 రోజుల్లో సాధ్యమైనంత వరకు పెండింగ్ సమస్యలను

## పాలన ముగిసింది.. ఎన్నికలయ్యే దెప్పుడు?

- **మూడు నెలలైనా జడ్చర్ల మున్సిపల్‌లో కానరాని హడావుడి**
- **ఒకవైపు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ**
- **మరింత ఆలస్యమయ్యే అవకాశం?**

**జడ్చర్ల, అక్టోబరు 1 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పాలకవర్గం గడువు ముగిసి మూడు నెలలు కావస్తున్నా ఎన్నికల నిర్వహణపై స్పష్టత రాకపోవడంతో స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన పాలకవర్గం లేకపోవడంతో పట్టణాభివృద్ధి, నిత్య ప్రజాసమస్యల పరిష్కారం పూర్తిగా నిలిచిపోయాయి.

**ఓటర్ల జాబితా సవరణతో మరింత ఆలస్యం?**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతుండటంతో స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఓటర్ల జాబితా శుద్ధి, వార్డుల వారీగా రిజర్వేషన్ల ప్రక్రియలు పూర్తయితే తప్ప ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం లేదు. ఈ పరిణామంతో ఓట్ల పోరు కోసం సిద్ధమవుతున్న ఆశావాహులు, రాజకీయ పార్టీల నాయకులు నిరీక్షించాల్సి వస్తోంది.

**ప్రత్యేకాధికారుల పాలన.. తప్పని తిప్పలు**

పాలకవర్గం గడువు ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారి పాలనను ప్రవేశపెట్టినప్పటికీ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే కౌన్సిలర్లు లేకపోవడంతో క్షేత్ర స్థాయి సమస్యలు మూలనపడ్డాయి. తాగునీటి సరఫరా,



మిగతా 10లో..

డ్రైనేజీల శుభ్రత, వీధిదీపాల నిర్వహణ, రోడ్ల మరమ్మతుల వంటి ప్రాథమిక అవసరాల కోసం ప్రజలు ప్రతిరోజూ మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది. వార్డు ప్రజాప్రతినిధులు ఉంటే అధికారులను ప్రశ్నించి పనులు వేగవంతం చేస్తారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**స్తంభించిన అభివృద్ధి**

ఎన్నుకోబడిన పాలకవర్గం లేకపోవడం వల్ల కొత్త అభివృద్ధి ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వార్డుల వారీగా కేటాయించాల్సిన నిధులు, పట్టణ విస్తరణకు సంబంధించి చేపట్టాల్సిన కీలక పనులు మందగించాయి. అధికారుల సమక్షంలో రోజువారీ పాలన సాగుతున్నప్పటికీ, పట్టణాభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక ప్రణాళికలు అమల్లోకి రావడం లేదు.

**తక్షణమే నిధులు కేటాయించి, ఎన్నికలు నిర్వహించాలి**

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆగకుండా ప్రభుత్వం

# ఎస్ఐఆర్‌లో పెండింగ్ నోటీసుల జారీ రెండు రోజుల్లో పూర్తి చేయాలి

• జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 1 (జనంసాక్షి): ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలోని పెండింగ్ నోటీసుల ను రెండు రోజుల్లో జారీ చేయా లని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురు వారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారి సుదర్శన్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొని జిల్లాలో ఎస్ఐఆర్ పురోగతిని వివరించారు. జిల్లాలో మొత్తం 4,60,387 నోటీసులు జనరేట్ కాగా, ఇప్పటివరకు 4,44,175 మంది కి అందజేశామని తెలిపారు. 3,52, 256 మంది ఓటర్లకు సంబంధించి హియరింగ్ ప్రక్రియ పూర్తయిందన్నా రు. ఇంకా 16,212 మందికి నోటీ సులు అందించాల్సి ఉందని, బీఎల్‌వోల ద్వారా రెండు రోజుల్లో వాటిని జారీ చేసి అవసరమైన పత్రాలు సేకరిస్తామని పేర్కొన్నారు. ఫారం-7కు సంబంధించి బల్క్ దరఖాస్తులు స్వీకరించడం లేదని సీఈఓకు వివరించారు. ఫారం-6, 7, 8, అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించిన పరిష్కార వివరాలను ప్రతిరోజూ నోటీస్ బోర్డులపై ప్రదర్శిస్తామని తెలిపారు. ఎస్ఐ ఆర్ ప్రక్రియను మార్గదర్శకాల ప్రకారం పారదర్శ కంగా, వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసు కుంటున్నామని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## 14 ఏళ్లుగా రక్తదాన సేవలు..

• శానగొండ శరత్ కుమార్‌కు సన్మానం



బెజ్జంకి, అక్టోబర్ 1 (జనంసాక్షి): జాతీయ రక్తదాన దినోత్సవం సంద ర్భంగా 14 సంవత్సరాలుగా భాస్కరాచారి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రక్తదాన సేవలను గుర్తించి,సంస్థను నిర్వహిస్తున్న శానగొండ శరత్ కుమార్‌ను గురువారం కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి సన్మానించి అభినందించారు. చీలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శానగొండ భాస్కరా చారి వర్ధంతి సందర్భంగా ప్రతి ఏడాది డిసెంబర్ 30న రక్తదాన శిబిరం నిర్వహించి, సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుకు అందిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న శరత్ కుమార్ సేవలు ఎంతో అభినందనీయమని వీరారెడ్డి అన్నారు.

## అల్పాహార పథకం ప్రారంభం...

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్





సదాశివపేట, అక్టోబర్ 1(జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ అల్పాహార పథకాన్ని గురు వారం సదాశివపేట మండలం వెంకటా పురం గ్రామంలోని ప్రైమరీ, హై స్కూల్ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు, గ్రామ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్ స్థానిక నాయకులు, ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలి సి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు చదువు తున్న విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం అల్పాహార పథకాన్ని ప్రారంభించింది అన్నా రు. విద్యార్థుల్లో పోషకాహారం, ఆరోగ్యం, హాజరు, తరగతి గదిలో ఏకాగ్రతను మెరుగు పరచడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రిన్సిపాల్ మహేందర్, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ జయంతి, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు గడ్డం రాణి, వార్డు సభ్యులు కుమార్, జనార్ధన్, నర్సింలు, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, ప్రేమా నందం, రాజేష్ తది తరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

• ఉప సర్పంచ్ దుమాల మహేష్



బెజ్జంకి, అక్టోబర్ 1 (జనంసాక్షి): మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉప సర్పంచ్ దుమాల మహేష్ ఆధ్వర్యంలో పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భం గా దుమాల మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛతను బాధ్యతగా భావించి నిరంతరం పాటించాలి అని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, వార్డు సభ్యులు బొనగం రమేష్,లోనే నర్సింగరావు,ఐలేని విజయ నరసింహారెడ్డి, నాయకులు చెరుకూరి నరసయ్య, పుర్మనారాయణరెడ్డి, సంఘ రమేష్, కారోబార్ బోనగిరి లక్ష్మణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభం



కోహెడ, అక్టోబర్ 1 (జనంసాక్షి): మండలంలోని నాగసముద్రాల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శెట్టి సుధాకర్ పటేల్ స్థానిక సర్పంచ్‌తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం, హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో మండలంలోని 47 పాఠశాలలు, ఒక జూనియర్ కళాశాలలో 3,444 మంది విద్యార్థులకు అల్పాహారం అందుతుందని తెలిపారు. పేద విద్యార్థులపై ఆహార భారం తగ్గించి, విద్యాభ్యాసానికి తోడ్పడటమే పథకం ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరుక సరిత-రామచంద్రం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతలపల్లి జనార్దన్‌రెడ్డి, ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటిన బీజేపీ



కృష్ణ, అక్టోబర్ 1 (జనంసాక్షి): గుడేబల్లూర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో బీజేపీ ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్క నాటి సంరక్షించి పర్యావర ణాన్ని కాపాడాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు నల్లే నర్సప్ప ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా కార్యక్రమం చేపట్టారు. మొక్కల పెంపకంతో పాటు రక్తదానం, స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు, బీజేవైఎం నేతలు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

## సేవా పక్వాడకు బీజేపీ సన్నాహాలు



మహమ్మదాబాద్, అక్టోబర్ 1(జనంసాక్షి): మోదీ జన్మదినోత్సవం సంద ర్భంగా అక్టోబర్ 4న మహమ్మదాబాద్‌లో రక్త దాన శిబిరం నిర్వహించ నున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు మూస నరసింహ తెలిపారు. యువత, కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై ప్రభు నాయక్ దిశానిర్దేశం చేశారు. అర్హులంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమం ఏర్పాట్లపై నాయకులు సమీక్షించారు.

## దివ్యాంగుల పోటీల్లో రేవల్లి విద్యార్థుల ప్రతిభ



రేవల్లి, అక్టోబర్ 1 (జనంసాక్షి): వనపర్తి జిల్లాస్థాయి దివ్యాం గుల ఆటల పోటీల్లో రేవల్లి మండల విద్యా ర్థులు శ్రీహర్ష, కావ్య, ప్రేమ, జఫ్ఫారియా బానియస్లు నాట్యం, చిత్రలేఖనం, క్యారమ్స్, కుర్చీ ఆటల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా ఎంపీ డీవో కార్యాలయంలో బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. ఎంపీడీవో కీర్తన, ఎంఈవో ఎస్.వరప్రసాద్‌రావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం పి.ప్రసాద్ నగదు పురస్కారాలు అందించారు. విద్యార్థుల ప్రతిభను అధికారులు అభినందించారు. కార్యక్రమంలో సీఆర్పీ రమేష్, లావణ్య, భవిత కేంద్రం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల హక్కుల పరిరక్షణకు సమష్టి కృషి చేయాలి

• ఉచిత న్యాయ సహాయం, ప్రభుత్వ సేవలు అందించాలి: బి.సౌజన్య





సంగారెడ్డి, అక్టోబర్ 1 (జనంసాక్షి): వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య అన్నారు. గురు వారం సంగారెడ్డి మహిళా ప్రాంగణంలో అంతర్జా తీయ వయోవృద్ధుల దినోత్సవం-2026ను మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సౌజన్య, అదనపు కలెక్టర్ పాండు జ్యోతి దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సౌజన్య మాట్లాడుతూ తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అర్హులైన వయో వృద్ధులు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని, ఆస్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఆన్‌లైన్ మోసాలు, అనుమానాస్పద లింకులు, గుర్తుతెలియని ఫోన్‌కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండా లన్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరిస్తే భయ పడకుండా అధికారులను సంప్రదించాలని సూచిం చారు. అత్యవసర పోలీసు సహాయం కోసం 100, ఉచిత న్యాయ సహాయం కోసం 15100, వయో వృద్ధుల సమస్యల కోసం 14567కు ఫోన్ చేయాలని తెలిపారు.

జిల్లా సంక్షేమ అధికారిణి లలితకుమారి మాట్లాడు తూ వయోవృద్ధులకు అవసరమైన సహాయం అంది స్తామని, పరిస్థితులను బట్టి వృద్ధాశ్రమాల్లో ఆశ్రయం కల్పిస్తామని తెలిపారు. వేధింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. మహిళా ప్రాంగణంలో త్వరలో ప్రభుత్వ వృద్ధాశ్రమం అందుబాటులోకి రానుందని వెల్లడిం చారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు నిర్వహించిన అవగాహన వారోత్సవాల్లో వయో వృద్ధుల హక్కులు, సంక్షేమం, చట్టపరమైన రక్షణపై కార్యక్రమాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీఓ సూర్యారావు, డీఎంహెచ్ఓ లలితాదేవి, మెప్మా పీడీ అలీమ్, సీడీపీఓలు చంద్రకళ, రత్నం, రెడ్‌క్రాస్ ప్రతినిధి జ్యోతి, అధికారులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి తండాలో పంచాయతీ భవనానికి భూమిపూజ



కొత్తపల్లి, అక్టోబర్ 1 (జనంసాక్షి): కొత్తపల్లి మండలం కొత్తపల్లి తండాలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం నిర్మించ నున్న భవనంతో స్థానిక పాలన మరింత సులభతరం కానుందని నాయకులు తెలిపారు. నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ జుకే నాయక్, ఉపసర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోట్ల మైపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొత్తమాలే రమేష్‌రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీరాజ్ ఏఈ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన
# మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**సిర్గాపూర్, అక్టోబర్ 01(జనంసాక్షి):** సిర్గాపూర్ మండల కేంద్రానికి చెందిన యేశాబోయిన నరసింహ లు ఇటీవల మరణించగా వారి నివా సానికి వెళ్లి వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి. వారితోపాటు మండల పార్టీ అధ్యక్షు లు సంజీవ్ రావు పాటిల్ సర్పంచులు కృష్ణా ముదిరాజ్, శరణప్ప, మాజీ సర్పంచ్ నరసప్ప,ఉప సర్పంచ్ తుకారం సాగర్, నాయకులు రాజప్ప, పవన్ పాటిల్, కృష్ణ, సంజీవ్, నాగప్ప, దిగంబర్, ఏక్ నాథ్, దిలీప్, విఠల్, గంగారాం, బాలాజీ, సంజన్న, సంజప్ప, కిష్టప్ప ప్రశాంత్ సాగర్, ధనరాజ్, బాపురావుపాటిల్ నాగరావు పాటిల్, కృష్ణ, రాములు, సాయిలు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
## అల్పాహారం, మధ్యాహ్న భోజనం ప్రారంభం



**కోహెడ, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు అల్పాహారం, మధ్యా హ్న భోజన పథకాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకొండ రవీందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన సదు పాయాలను సద్వినియోగం చేసుకుని కళాశాలకు క్రమం తప్పకుండా హాజరై మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కోహెడ, హుస్నాబాద్ మండలాల్లో పథకం ప్రారంభించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్, చెట్టి సుధాకర్, జగన్‌రెడ్డి, అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా
## వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**బెజ్జంకి, అక్టోబర్ 1 (జనంసాక్షి):** ఖరీఫ్ సీజన్‌లో ఏర్పాటు చేయనున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గ దామోదర్ గురువారం పరిశీలిం చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాన్ని అన్ని సౌకర్యాల తో సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్య క్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, సర్పంచ్ ఎర్రల జానకిరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ మాశం శంకర్, బొమ్మరవేణి సంతోష్, గర్రెపల్లి అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు ఆదర్శంగా సర్పంచ్

- ఫామ్ పాండ్ నిర్మాణానికి శ్రీకారం: మాస్కురి బాలరాజు



**రామాయంపేట, అక్టోబర్ 1 (జనంసాక్షి):** దంతేపల్లి గ్రామ సర్పంచ్ మాస్కురి బాలరాజు తన వ్యవసాయ పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఫామ్‌పాండ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ లక్ష్యంగా చేపట్టిన ఈ పనులు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతులు పొలాల్లో ఫామ్‌పాండ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఉపాధి హామీ జాబ్‌కార్డు కూలీలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామ్‌రాజ్, పంచాయతీ కార్యదర్శి మాధవి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై అధికారుల దృష్టి

- కోహీర్ మండలంలో శాఖల వారీగా సమీక్ష
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**కోహీర్, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మండల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల కు అందుతున్న సేవలపై గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ సోమేశ్వర్‌రావు ఆధ్వ ర్యంలో జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారు లు ప్రగతి నివేదికలు సమర్పించారు. పూర్తయిన, కొనసాగుతున్న, పెండింగ్ పనులతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు. అభివృద్ధి పను లను నిర్ణీత సమయంలో పూర్తిచేసి, శాఖల మధ్య సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

**విద్యపై సమీక్ష...**
మండలంలో 44 ప్రాథమిక, 28 ప్రాథమికోన్నత, 8 ఉన్నత పాఠశాలల్లో 2,977 మంది విద్యార్థులు చదువుతున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల పనితీరు, మౌలిక వసతులపై సమీక్షించారు. పదో తరగతి ఫలితాలు మెరుగుపడేలా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

**వైద్య సేవలకు ప్రాధాన్యం...**
దిగ్వాల్ పీహెచ్‌సీ పరిధిలో 13 గ్రామాలు, 7 సబ్ సెంటర్ల ద్వారా 26,940 మందికి వైద్య సేవలు అందుతున్నట్లు తెలిపారు. గర్భిణుల పరీక్షలు, చిన్నా రుల టీకాలు, కుటుంబ నియంత్రణతో పాటు రక్త పోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌పై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవలు సకాలంలో అందించాలని సూచించారు.

**అంగన్‌వాడీల సమస్యలపై చర్చ...**
మండలంలో 64 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 17 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు తెలి



పారు. 34 కేంద్రాలకు సొంత భవనాలు, 17 కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతుండగా, 13 కేంద్రాలకు భవనాల కొరత ఉందన్నారు. పౌష్టికా హారం, ఆరోగ్య సేవలతో పాటు భవనాలు, ఖాళీ పోస్టుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**మౌలిక వసతులు, పెండింగ్ పనులపై దృష్టి...**
వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ల ఆధ్వర్యంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రెవెన్యూ సమస్యలపై సమీక్షిం చారు. పెండింగ్ దరఖాస్తులు, సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించి, ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా పారదర్శకంగా పనిచేయా లని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఈ నవీన్‌కుమార్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంఆర్ఓ సుప్రి య, ఎంఈఓ జాకీర్‌హుస్సేన్, ఎంపీఓ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయూ హవేలీ ఘనపూర్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక




**హవేలీ ఘనపూర్, అక్టోబర్ 1 (జనంసాక్షి):** పీఆర్టీయూ హవేలీ ఘనపూర్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం రాజ్‌పేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మండల అధ్యక్షుడిగా నందారాం రఘుబాబు, ప్రధాన కార్యదర్శిగా నరేం దర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు అమీర్‌ఉద్దీన్, హరిబాబు నూతన కమిటీని ప్రకటించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీఆర్టీయూ మెదక్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింప జేయాలని కోరారు. పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 25ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు.
నూతన కమిటీలో అసోసియేట్ అధ్యక్షుడిగా రాజేందర్‌రెడ్డి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా కే.శృతి, ఉపాధ్యక్షుడిగా ఎన్.శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా లావణ్య, కార్యదర్శులుగా రాజ్‌కుమార్, సంతోష్, మహిళా కార్యదర్శులుగా స్వప్న, స్రవంతి, మల్లారెడ్డి తదితరులు ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా, రాష్ట్ర బాధ్యులు ఎల్.మల్లారెడ్డి, మహేష్, టి.శ్రీనివాస్, సుభాష్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను
## పరామర్శించిన మహమ్మద్ ముఖీం



**కోహీర్, అక్టోబర్ 1 (జనంసాక్షి):** ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలను మందిర్ ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహమ్మద్ ముఖీం గురువారం పరామర్శించారు. కోహీర్ మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ తమ్ముడు, బిలాల్‌పూర్‌కు చెందిన శేఖర్ కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. కష్టకాలం లో మనోధైర్యంతో ఉండాలని, బాధిత కుటుంబాలకు అండగా ఉంటా మని చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కలిసి పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మహమ్మద్ రిజ్వాన్, నరేష్, రమేష్, కృష్ణమూర్తి, చాన్‌కురి, అన్నం జావిద్, అమ్ము, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.2.50 లక్షల ఎల్ఓసీ



**చేర్యాల, అక్టోబర్ 1 (జనంసాక్షి):** వీరన్నపేటకు చెందిన పచ్చిమడ్ల సిద్ధిలింగం అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూ రుకు కృషి చేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు మంజ మల్లేశం దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. మంజూరైన ఎల్ఓసీ చెక్కును గురువారం నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి సిద్ధి లింగం కుటుంబానికి అందజేశారు. సహకరించిన వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్యులపై ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన డాక్టర్‌కు వినతి



**చేర్యాల, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మాదాపూర్ వ్యభిచార ఘటనకు సంబంధిం చి చేర్యాలకు చెందిన కొందరు వైద్యుల పేర్లు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో వారి ఆస్ప త్రులపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమైతే కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ డిమాండ్ చేశారు. గురువారం చేర్యాల బస్తీ దవాఖాన ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ఆందో ళన నిర్వహించి, డాక్టర్ తిరుపతి ద్వారా జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందజేశా రు. ఆస్పత్రులను తనిఖీ చేసి వాస్తవాలను వెలికితీయాలని, నేరం రుజువైతే క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆస్పత్రులను సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్‌మోహన్, నంగి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కందూరులో కాంగ్రెస్‌లో గ్రూపు విభేదాలు

- పార్టీ మారనున్నారంటూ గుసగుసలు

**అడ్డాకుల, అక్టోబర్ 01( జనంసాక్షి):** అడ్డాకుల మండలంలోని కందూరులో కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు కొనసాగుతున్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది. పార్టీ పదవుల విషయంలో తమకు గుర్తింపు లభించడం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. గ్రామంలో జిల్లా కిసాన్ సెల్ నాగిరెడ్డి, వర్సెస్ కా రెడ్డి దేవేందర్ రెడ్డిఅంతర్గత విభేదాలు కొనసాగుతున్నాయన్న గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి కిసాన్ సెల్ నాగిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూర్చిందని గ్రామస్తులు అనుకుంటున్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో నాగిరెడ్డి వల్లనే గ్రామంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిందని గ్రామస్తులుచర్చించుకుంటున్నారు అధిష్ఠానం నాగిరెడ్డి చర్యలు తీసుకోవాలని లేనిచో గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని గ్రామస్తులు అనుకుంటున్నారు ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీని వీడే ఆలోచన లో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో దేవేందర్‌రెడ్డి పార్టీ మారనున్నారన్న గుసగుసలు గ్రామంలో వినిపిస్తున్నాయి. నాయకుల మధ్య విభేదాలు పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

# ఎగురుతున్న పెట్టెలు.. పగులుతున్న సీసాలు

- విబేధాలతో బగ్గుమన్న కల్లు దుకాణాల గొడవ



**శివ్వంపేట, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మండలంలోని సికింద్లాపూర్ గ్రామంలో అనుమతులు లేకుండా కల్లు, మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, దీంతో తరచూ గొడవలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమ దుకాణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గురువారం కొందరు గ్రామస్తులు నర్సాపూర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో గత కొంతకాలంగా కల్లు దుకాణాల ఏర్పాటుపై రెండు వర్గాల మధ్య వివాదం కొనసాగుతోందని గ్రామస్తులు తెలిపారు. ఒక దుకాణం ఉండగా మరో దుకాణం ఏర్పాటు చేయడాన్ని కొందరు వ్యతిరేకిస్తున్నారని, ఈ క్రమంలో పరస్పరం గొడవలకు దిగుతూ కల్లు పెట్టెలు విసిరి, సీసాలు పగులగొడుతున్నారని చెప్పారు. గురువారం ఓ దుకాణంలోకి మరో వర్గానికి చెందిన వ్యక్తులు చొరబడి పెట్టెలు ఎగరేసి, సీసాలు పగులగొట్టినట్లు తెలిపారు.

**ఆలయం వద్ద మద్యం విక్రయాలపై ఆరోపణలు...**

సికింద్లాపూర్ శివారులోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద కూడా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. కిరాణా దుకాణాల పేరుతో ఏర్పాటు చేసిన డబ్బా దుకాణాల్లో మద్యం నిల్వ చేసి భక్తులకు విక్రయిస్తున్నారని తెలిపారు. మద్యం సేవించిన కొందరు గొడవలకు దిగుతున్నారని, చోరీలు కూడా జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల ఆలయంలో స్వామివారి ఆభరణాలు చోరీకి గురైన ఘటనపై కూడా విచారణ జరిపించాలని కోరారు. నిర్దేశిత స్థలంలో రెండు, మూడు డబ్బా దుకాణాలకు అనుమతులు ఇచ్చినప్పటికీ, పెద్దఎత్తున షట్టర్లు ఏర్పాటు చేసి కల్లు, మద్యం విక్రయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దేవాదాయ, ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి అక్రమ దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు.



సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనలు, ప్రభుత్వ కార్యాలయాల ముట్టడికి దిగుతామని హెచ్చరించారు. గురువారం కొందరు గ్రామస్తులు సంగారెడ్డిలోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి మద్యం విక్రయాలపై, డబ్బా దుకాణాల తొలగింపు, ఆలయంలో జరిగిన చోరీపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## వింజపల్లి పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం



**కోహెడ, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మండలంలోని వింజపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం పంపిణీని సర్పంచ్ అన్నాడి శ్రీజ–జీవన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. ప్రభుత్వం, హరే కృష్ణ ఫౌండేషన్ సహకారంతో ప్రతిరోజూ పౌష్టికాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసంపై సానుకూల ప్రభావం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగనవేని వెంకటస్వామి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2,600 మంది మహిళలతో ఆరుద్రాష్టమి వ్రతం



**సంగారెడ్డి, అక్టోబర్ 1 (జనంసాక్షి):** ఫసల్‌వాది శివారులోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో అక్టోబర్ 3న ఆరుద్రాష్టమి వ్రత మహోత్సవం నిర్వహించనున్నట్లు పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. సుమారు 2,600 మంది మహిళలు పాల్గొనే ఈ కార్యక్రమం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుందన్నారు. 27 ఏళ్ల తర్వాత అరుదైన యోగం ఏర్పడిన నేపథ్యంలో మహోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కృతజ్ఞత సభకు జగ్గారెడ్డిని ఆహ్వానించిన గ్రామపాలనాధికారులు



**సంగారెడ్డి, అక్టోబర్ 1 (జనంసాక్షి):** గ్రామ పాలన అధికారులుగా నియామకం జరిగి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా శుక్రవారం సంగారెడ్డిలో నిర్వహిస్తున్న కృతజ్ఞత సభకు హాజరుకావాలని జిపివోల సంఘం నాయకులు జగ్గారెడ్డిని ఆహ్వానించారు. గురువారం ఐబీ గెస్ట్‌హౌస్‌లో కలిసి ఈ మేరకు ఆహ్వానం పలికారు. గత ప్రభుత్వంలో విఆర్వో వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరిగి తమ స్వంత శాఖలకు వచ్చామని జగ్గారెడ్డికి వివరించారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిపివోలకు జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిపివోల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి, సుజాతలు, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## మెదక్‌లో సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం



**మెదక్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో మెదక్ రాందాస్ చౌరస్తాలో బుధవారం సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. హిందూ మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడితే ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బ రాజమణి లక్ష్మణ్, బజ్జూరి బిక్షపతి, రంజిత్‌రెడ్డి, సాయగౌడ్, లోకేష్, మధు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక స్థాయి విద్యే కీలకం

- మండల విద్యాధికారి వేణు శేఖర్
- ఎఫ్ఎల్ఎన్‌పై సమీక్షా సమావేశం



**పెద్ద శంకరంపేట, అక్టోబర్ 1 (జనంసాక్షి):** ప్రాథమిక స్థాయి విద్యార్థులకు చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు అందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని మండల విద్యాధికారి వేణు శేఖర్ అన్నారు. గురువారం మండల వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ఎఫ్ఎల్ఎన్‌పై సమీక్ష నిర్వహించారు. పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ అమలు, విద్యార్థుల అభ్యసన స్థాయులు, లోపాలపై సమీక్షించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాల సముదాయ హెచ్ఎంలు అకడమిక్ సహకారం అందిస్తూ కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా సమన్వయంతో పనిచేయాలని, తదుపరి సమీక్ష నాటికి స్పష్టమైన పురోగతి సాధించాలని ఆదేశించారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్సై వెంకటేష్



**ఖిల్లా ఘనపురం, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఆగారం గ్రామంలో గ్రామ భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం ఎస్సై వెంకటేష్ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆగారం జయకర్, ఇతర నాయకుల సహకారంతో గ్రామంలో ఆరు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ భద్రతకు గ్రామస్థులందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు భద్రత పరంగా భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సమ్మ, ఉప సర్పంచ్ రవికుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు గృహం, జువైనల్ జస్టిస్ బోర్డు, సఖి కేంద్రం సందర్శన

### బాలల సంరక్షణ, హక్కుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి: డీఎల్ఎస్ఏ కార్యదర్శి బి. సౌజన్య



**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 1 (జనంసాక్షి):** బాలల సంరక్షణ, హక్కుల పరిరక్షణతో పాటు బాధిత మహిళలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య సూచించారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం గురువారం సంగారెడ్డిలోని శిశు గృహం, జువైనల్ జస్టిస్ బోర్డు, సఖి కేంద్రాలను ఆమె సందర్శించారు.

ఈ సందర్భంగా శిశు గృహంలోని పిల్లల సంరక్షణ, వసతులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి బాగోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో పెరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం సఖి కేంద్రాన్ని సందర్శించి బాధిత మహిళలకు అందుతున్న సేవలను సమీక్షించారు. కేంద్రాన్ని ఆశ్రయించే బాధితుల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. భార్యాభర్తల మధ్య తలెత్తే వివాదాలపై కౌన్సెలింగ్ నిర్వహించి, న్యాయపరమైన సమస్యలపై అవగాహన కల్పిస్తూ సామరస్యపూర్వక పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

జువైనల్ జస్టిస్ బోర్డులో బాలల హక్కులు, సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు. తెలిసీ తెలియక చేసిన తప్పుల నుంచి గుణపాఠం నేర్చుకొని, భవిష్యత్తులో నేరాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన జీవితాన్ని గడపాలని బాలలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి, జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యురాలు కె. ధనలక్ష్మి పాల్గొన్నారు.

న్యాయపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నవారు ఉచిత న్యాయ సహాయం కోసం సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని లేదా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నంబర్ 15100ను సంప్రదించాలని బి.సౌజన్య తెలిపారు.

## బాలల ఆరోగ్య రక్షణ పౌష్టికాహారంతోనే సాధ్యం: అంగన్వాడి సూపర్వైజర్ సునీత



**న్యాల్‌కల్, అక్టోబర్ 01 (జనంసాక్షి):** చిన్నారి బాలబాలికలు, బాలింతలు, గర్భిణీలు పరిపూర్ణమైన ఆరోగ్యంతో జీవనం కొనసాగించాలంటే తప్పనిసరిగా పోషక విలువలు గల పౌష్టికాహారాన్ని అనునిత్యం స్వీకరించాలని, కనీసం రోజుకు 3/4 లీటర్ల మేర శుభ్రమైన నీటిని త్రాగాలని మండలంలోని గంగ్వార్ సెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ సునీత సూచించారు. గురువారం సెక్టర్ పరిధిలోని 19 అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి.. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా.. గంగ్వార్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారి బాలబాలికలకు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం లోపం, పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు, ప్రయోజనాలను వివరించారు. సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు.. పోషణ మాసం కార్యక్రమం జరగనుందని తెలిపారు. కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు, మిర్జాపూర్ (బి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న కందకం మార్కెట్‌కు మహర్దశ!

- వారాంతపు సంతను అక్కడికే తరలించాలి
- మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి, బ్యూరో అక్టోబర్ 1 (జనంసాక్షి):** వనపర్తి పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న కందకం కూరగాయల మార్కెట్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. నిర్మాణం పూర్తయినప్పటికీ నిరుపయోగంగా ఉన్న మార్కెట్‌ను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మార్కెట్‌లోని వసతులు, పరిసరాల పరిశుభ్రత, వినియోగంలోకి రాకపోవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా మార్కెట్‌ను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన కనీస వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పట్టణంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వారాంతపు సంతను కందకం మార్కెట్‌కు తరలించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వారాంతపు సంతను మార్కెట్‌కు తరలించిన అనంతరం పెండింగ్ పనులు పూర్తిచేసి, వ్యాపారులకు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజాధనంతో నిర్మించిన మార్కెట్ ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# చేర్యాల పెద్ద చెరువుకు గోదావరి జలాలు

- కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జలాలకు ప్రత్యేక పూజలు



**చేర్యాల, అక్టోబర్ 01(జనంసాక్షి):** తపాస్పల్లి రిజర్వాయర్ నుండి చేర్యాల పెద్ద చెరువుకు గోదావరి జలాలు విడుదలైన సందర్భంగా చేర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..చేర్యాల ప్రాంత ప్రజల సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని పెద్ద చెరువుకు గోదావరి జలాలను తీసుకురావడం సంతోషకరమైన విషయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్నినో వాతావరణ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని గోదావరి జలాలు చేర్యాల పెద్ద చెరువుకు చేరడం వల్ల రైతులకు సాగునీటికి ప్రజల తాగునీటికి భరోసా కలగడంతో పాటు, భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూర్మ ఆగం రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగ రావు, ఆడెపు చంద్రయ్య, కౌన్సిలర్లు వెలుగల దుర్గయ్య, పోతుగంటి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్,ముస్త్యాల యాదగిరి, అంబాల రాములు గౌడ్, పచ్చిమడ్ల వెంకటయ్య, కాటం శ్రీనివాస్, పచ్చిమడ్ల సత్యనారాయణ, కాటం మల్లేశం, చింతల మల్లేశం, నీలం సన్నీ, తడ్కపల్లి చందు, బందెల మహిపాల్ రెడ్డి, సుద్దాల లక్ష్మణ్, తుమ్మలపల్లి సంతోష్, ఖాత శ్రీనివాస్, మల్లిగారి నర్సింలు, నీలం వినయ్, దినేష్, పాక చందు, కందూరి శ్రీశైలం, కందూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ విజేతలకు బహుమతులు, పతకాలు

- ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి
- టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి



**సంగారెడ్డి, అక్టోబర్ 1 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణంలోని చౌహాన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించనున్న ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు అందజేయనున్న పతకాలు, బహుమతులను గురువారం టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి ఆవిష్కరించారు. యువ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కిక్ బాక్సింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ ఎండీ సాజిద్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు షఫీ హఫీజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ టౌన్ కాంగ్రెస్ కమిటీ ఎంపిక సమావేశం



**మక్తల్, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం టౌన్ కాంగ్రెస్ కమిటీ ఎంపిక సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హనుమంతు, కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, కట్టా సురేష్ గుప్తా, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు హాజరయ్యారు. సమావేశానికి పార్టీ శ్రేణులు, ఆశావహులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.
21 మందితో ఏర్పాటు కానున్న నూతన టౌన్ కాంగ్రెస్ కమిటీలో వివిధ పదవులకు ఆశావహులు పేర్లు నమోదు చేసుకున్నారు. టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి రవి కుమార్ మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి జపాన్ పర్యటన అనంతరం మక్తల్‌కు రానున్నారని తెలిపారు. మంత్రి సమక్షంలో కమిటీ తుది జాబితాను ప్రకటిస్తామని చెప్పారు. మంత్రి తీసుకునే నిర్ణయానికి నాయకులు, కార్యకర్తలు కట్టుబడి ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ నడిబొడ్డున 'గుర్రంగడ్డ' రైతుల అరుగాలం కష్టం..

- వంతెన పనులు పూర్తి చేయాలంటూ కన్నీటి విన్నపం!



**గద్వాల, అక్టోబర్ 10 (జనంసాక్షి):** పంట పండించాలంటే చెమటోడ్చాలి.. పండిన పంటను మార్కెట్‌కు చేర్చాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాలి. ఇది జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని కృష్ణానది మధ్యలో ఉన్న ఏకైక ద్వీప గ్రామం గుర్రంగడ్డ ప్రజలు, రైతుల నిత్య జీవిత పోరాటం. ఏళ్ల తరబడి సాగుతున్న వంతెన పనులను త్వరితగతిన పూర్తిచేసి, తమ కష్టాలను తీర్చాలంటూ గ్రామస్తులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆవేదనతో విజ్ఞప్తి చేస్తున్నారు.అరుగాలం శ్రమ.. నది పాలవుతున్న వైనం ఉన్నా, గుర్రంగడ్డ రైతులు రాత్రింబవళ్లు కష్టపడి, కృష్ణమ్మ ఒడిలో అరుగాలం శ్రమించి ఉత్తమమైన పంటలను పండిస్తారు. కానీ, వారు పండించిన పంటను మార్కెట్‌కు తరలించాలంటే నదిని దాటక తప్పదు. వరదలు వచ్చినప్పుడు లేదా రాత్రి సమయాల్లో నది దాటడం ఒక పెద్ద ప్రహసనంగా మారుతోంది. సరైన రవాణా సౌకర్యం లేక తాము పండించిన కష్టార్జితం సకాలంలో అమ్ముడుపోక, దళారుల పాలవుతోందని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.

**నత్తనడకన సాగుతున్న పనులు - ప్రజల డిమాండ్**

గతంలో ప్రభుత్వం వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినప్పటికీ, ప్రస్తుతం పనులు నత్తనడకన సాగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ కలల వారధి ఎప్పటికి పూర్తవుతుందో తెలియని అయోమయంలో వారు ఉన్నారు.

# కరువులోనూ రైతులపై కనికరం చూపరా?

**పంట రుణాల కోసం రైతులను ఇబ్బందులకు గురిచేయడం దారుణం: మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి రూరల్, అక్టోబర్ 01 (జనంసాక్షి):** కరువు పరిస్థితుల్లో రైతులకు పంట రుణాలు అందకుండా బ్యాంకులు ఇబ్బందులకు గురిచేయడం సరికాదని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. పాత రుణాన్ని వడ్డీతో సహా పూర్తిగా చెల్లిస్తేనే కొత్త పంట రుణం ఇస్తామనడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం బ్యాంకర్లతో చర్చించి అర్హులైన ప్రతి రైతుకు వెంటనే పంట రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా ఇప్పటివరకు 61 శాతం రుణాలు మాత్రమే మంజూరు కావడం పరిస్థితికి అద్దం పడుతోందని అన్నారు. డీసీసీబీ అనుబంధ సహకార బ్యాంకుల్లోనూ రుణాల కోసం రైతులను నెలల తరబడి తిప్పుకోవడం సరికాదన్నారు. సాగునీరు, విద్యుత్‌తో పాటు పంట రుణాల విషయంలోనూ రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి రాకుండా గతంలో రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతుభరోసా ఎప్పుడు వస్తుందో, ఎంతమందికి అందుతుందో స్పష్టత లేకుండా పోయిందని విమర్శించారు. రుణమాఫీ అమలు చేయలేకపోయినా, కనీసం దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హ రైతుకు ఎలాంటి కాలయాపన లేకుండా పంట రుణాలు మంజూరు చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



**కొత్తపల్లి, అక్టోబర్ 1 (జనంసాక్షి):** కొత్తపల్లి మండలం మల్లాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పథకంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం అందించే సహకారంతో నిరుపేదలకు సొంత ఇళ్లు నిర్మించుకునే అవకాశం కలుగుతోందని ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కోట్ల మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వృద్ధుల హక్కులు, సంక్షేమంపై న్యాయ అవగాహన



**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 1 (జనంసాక్షి):** అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గద్వాల శాంతి సీనియర్ సిటిజన్ హోమ్‌లో వృద్ధులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. నిష్మా పాత్రుడు పాల్గొని వృద్ధులకు చట్టపరమైన హక్కులు, సంక్షేమంపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, వృద్ధ పౌరుల నిర్వహణ, సంక్షేమ చట్టం-2007లోని ముఖ్యాంశాలను వివరించారు. వృద్ధుల సంరక్షణ, గౌరవప్రదమైన జీవనం, నిర్లక్ష్యం లేదా వేధింపులకు గురైనప్పుడు తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలను వివరించారు. నల్సా వృద్ధులకు న్యాయ సేవల పథకం-2016 ప్రకారం అర్హులకు ఉచిత న్యాయ సహాయం, సలహాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అవసరమైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హోమ్ ఇన్‌చార్జ్ రంగన్న, వృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు - భువగిరి ఎంపీ చామల, ఎమ్మెల్యే పల్లా

## చేర్యాలలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కుట్టుమిషన్ల పంపిణీ

చేర్యాల, అక్టోబర్ 01 (జనంసాక్షి): అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతాయని భువగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చేర్యాల పట్టణంలోని రేణుక గార్డెన్‌లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంతో పాటు చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూళిమిట్ట మండలాలకు చెందిన మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి హాజరై లబ్ధిదారులకు ఎంపీ తోపాటు చెక్కులు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ చామల మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్నామని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ఎలాంటి జాప్యం లేకుండా అందించాలన్నదే తన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాల పరిధిలోని 53 గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ఎంపీ నిధుల నుంచి ఒక్కో గ్రామానికి రూ.5 లక్షల చొప్పున కేటాయించాలన్నారు. చేర్యాల, తపాస్ పల్లి, బచ్చన్నపేట, నాగపురి, వీరన్నపేట తదితర ప్రాంతాల్లోని చెరువులు పూర్తిగా నిండే వరకు గోదావరి నీటిని నిరంతరం నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ విషయంపై సంబంధిత అధికారు లు, కలెక్టర్‌తో మాట్లాడి చెరువులకు నీరు అందేలా చూడాలని ఎంపీని విజ్ఞప్తి చేశారు. రాబోయే పంట కాలంలో నార్లు పోసుకునేందుకు రైతులకు ఈ నీరు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద 56 కుట్టు మిషన్ల మరియు కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 275 చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ చేర్యాలలోని షాది ఖానాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో రైతుల ప్రాణాలకు ముప్పు

- ఆపరేటర్ కరెంట్ లైన్ ఆన్ చేయడంతో నలుగురు రైతులకు స్వల్ప గాయాలు
- వరిగుంతం సబ్‌స్టేషన్ వద్ద రైతుల ఆందోళన..
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్





కొల్చారం, అక్టోబర్ 01(జనంసాక్షి): విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో నలుగురు రైతులు ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్న ఘటన కొల్చారం మండలం వరిగుంతం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతారా అంటూ సీతారాం తండా రైతులు గురువారం వరిగుంతం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులతో రైతులు వాగ్వా దానికి దిగారు. బాధిత రైతుల వివరాల ప్రకారం.. సీతారాం తండాలోని సేవాలాల్ గుడి వద్ద ఉన్న వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సుమారు 15 రోజుల క్రితం చెడిపోయింది. దీంతో మరమ్మతులు చేయాలని రైతులు లైన్‌మెన్ బాలయ్యను కోరారు. బుధవారం మధ్యాహ్నం బాలయ్య వరిగుంతం సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీశైలంకు ఫోన్ చేసి సమాచారం అందించి, ఎల్సి (లైన్ క్లియర్) తీసుకున్న అనంతరం మరమ్మతు పనులు చేపట్టారు. లైన్‌మెన్‌తో పాటు మరో నలుగురు రైతులు విద్యుత్ స్తంభం ఎక్కారు. అయితే ఆపరేటర్ శ్రీశైలం ఒక్కసారిగా విద్యుత్ లైన్‌ను ఆన్ చేయడంతో స్తంభంపై ఉన్న రైతులకు ప్రమాదం ఏర్పడింది. అప్పటికే లైన్‌మెన్ బాల్య స్తంభం దిగివచ్చారు. విద్యుత్ ప్రవాహం రావడంతో ఓ రైతుకు స్వల్పంగా షాక్ తగలడంతో గట్టిగా అరుస్తూ స్తంభంపై నుంచి కిందకు దూకాడు. అప్రమత్తమైన మిగతా ముగ్గురు రైతులు కూడా వెంటనే కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. స్తంభంపై నుంచి కిందకు దూకడంతో రైతులు రమావత్ రాజు, బాల్‌సింగ్, రెడ్యా, నందులకు స్వల్ప గాయాలయ్యాయి. ఒక్కసారిగా జరిగిన ఘటనతో వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తోటి రైతులు వెంటనే వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరగా ఉన్నది అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఏఈ హైమద్ అలీ తెలిపారు.

## పీఎం సూర్య ఘర్ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

రేగోడ్, అక్టోబర్ 1 (జనంసాక్షి): ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనలో భాగంగా రూఫ్‌టాప్ సోలార్‌పై మెదక్‌లో అక్టోబర్ 2 నుంచి 4 వరకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. పథకం ప్రయోజనాలు, దరఖాస్తు విధానం, సబ్సిడీ, బ్యాంకు రుణాలు, సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తామన్నారు.

## నిరుపేదల కల నెరవేర్చడమే లక్ష్యం



పుల్కల్, అక్టోబర్ 1 (జనంసాక్షి): నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పుల్కల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారు పెద్దాపురం లక్ష్మి భర్త మల్లేశం ఇంటి నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోయిని శ్రీనివాస్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులు ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, మన్నెరాములు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల కోసం నేడు నిరసనలు

- డిమాండ్ల దినోత్సవంను విజయవంతం చేయాలి
- జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి

నారాయణపేట అక్టోబర్ 1(జనంసాక్షి): జర్నలిస్టుల హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమం కోసం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే 'డిమాండ్ల దినోత్సవం'ను విజయ వంతం చేయాలని టీయూ డబ్ల్యూజే--ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు నక్క శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివశంకర్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు అందజేయాలని కోరారు.

నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి మీడియా రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా నూతన మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక జాతీయ చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బందికి ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు కల్పించేందుకు కొత్త వేతన బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.

జర్నలిస్టులకు ఇళ్లు.. ఆరోగ్య కార్డులు ఇవ్వాలి తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు అందజేసి నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని కోరారు. అక్రిడిటేషన్, గుర్తింపు కార్డుల జారీతో పాటు జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, సంజీవ్ ప్రకాష్, సురేష్, హన్మంతు, తఖీ, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కడ్వల్ విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించిన రైతులు



సిర్గాపూర్, అక్టోబర్ 01 (జనంసాక్షి): సిర్గాపూర్ మండల పరిధిలో కడ్వల్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్‌ను గురువారం స్థానిక రైతులు ముట్టడించారు. పంటలకు సక్రమంగా నిరంతర విద్యుత్ సరఫరా చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేళాపాళా లేకుండా విద్యుత్ కోతలు విధించడంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు .ఆందోళనలో ఖాజాపూర్ రైతులకు కూడా పాల్గొన్నారు.

## చేర్యాల మున్సిపల్ కమిషనర్‌గా అభిలాష్



చేర్యాల, అక్టోబర్ 01 (జనం సాక్షి): చేర్యాల మున్సిపాలిటీ నూతన కమిషనర్ అభిలాష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతూ ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందిస్తూ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నిలుపుతామన్నారు. పట్టణాభివృద్ధికి స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు.

## సౌమ్య వైద్య కలకు గోలి చేయూత

- ఐదేళ్ల చదువుకు చదువుసామగ్రి, ఆర్థిక సాయం



కల్వకుర్తి, అక్టోబర్ 1(జనంసాక్షి): కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన వాటం శ్రీశైలం కుమార్తె సౌమ్యకు సిద్ధిపేట జిల్లాలో వైద్య విద్యలో సీటు లభించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సౌమ్యను అభినందించారు.ఆమె వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసేందుకు ఐదేళ్లపాటు అవసరమైన చదువుసామగ్రితో పాటు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.సౌమ్య విద్యాభ్యాసానికి అండగా నిలుస్తామనిగోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పట్టేపు బాలయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు రుక్ముద్దీన్, వార్డు సభ్యుడు బచ్చలకూర మాణిక్యారావు, భారత రాష్ట్ర సమితి గ్రామ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, వర్కాల దేవయ్య, వాటం శ్రీశైలం, వాటం రవి తదితరులు పాల్గొన్నారు.

## ఈఎంటీ కుటుంబానికి 108 సిబ్బంది ఆర్థిక సాయం



గద్వాల, అక్టోబర్ 10 (జనంసాక్షి): గుండెపోటుతో మృతిచెందిన 108 అత్యవసర వైద్య సాంకేతిక నిపుణుడు (ఈఎంటీ) జహంగీర్ బాషా కుటుంబానికి తోటి 108 సిబ్బంది అండగా నిలిచారు. ఆయన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు సుకన్య సమృద్ధి యోజనలో ఒక్కొక్కరి పేరుపై రూ.1.50 లక్షల చొప్పున మొత్తం రూ.3 లక్షలు డిపాజిట్ చేశారు. అదనంగా రూ.5,500 నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. సహోద్యోగి కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలిచిన 108 సిబ్బంది మానవత్వాన్ని పలువురు అభినందించారు. చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు తీసుకున్న ఈ నిర్ణయం సేవా స్ఫూర్తికి నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు.

## కళావతమ్మ మృతికి నిరంజన్‌రెడ్డి సంతాపం



వనపర్తి రూరల్, అక్టోబర్ 1 (జనంసాక్షి): బీఆర్ఎస్ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి మాతృమూర్తి కోట్ల కళావతమ్మ మృతికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సంతాపం తెలిపారు. ఆమె నివాసానికి చేరుకున్న నిరంజన్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కళావతమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని, విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కే.మాణిక్యం, రాఘవేందర్‌రెడ్డి, భగవంతు, శంషుద్దీన్, సత్యం చారి, విష్ణుగౌడ్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మ్యాప్ తయారీపై ప్రత్యేక చర్చ



మల్దకల్, అక్టోబర్ 1 (జనంసాక్షి): నాగర్‌దొడ్డి గ్రామంలో సర్పంచ్ కె. వెంకటేశ్వరమ్మ సత్తన్న ఆధ్వర్యంలో గ్రామ మ్యాప్ తయారీ కార్యక్రమం నిర్వహించారు.

సహజ వనరులు, ప్రజల అవసరాలు, అభివృద్ధి పనులను గుర్తించి మ్యాప్‌లో నమోదు చేశారు.

ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులు, కూలీలకు నిరంతర ఉపాధి కల్పించే అవకాశాలపై చర్చించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి ప్రణాళిక రూపొందించారు.

కార్యక్రమంలో కార్యదర్శి తిరుమలయ్య, ఉపసర్పంచ్ జార్జి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలు.. కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు

### నంగునూరు మండలంలో విద్యుత్ సమస్యలపై హరీశ్‌రావు ఆగ్రహం



నంగునూరు, అక్టోబర్ 1 (జనంసాక్షి): రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం 7-8 గంటలు కూడా సరఫరా చేయలేకపోతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నంగునూరు మండలంలోని పాలమాకుల, అక్కేనపల్లి, అంక్షాపూర్ గ్రామాల్లో పర్యటించి నర్మెట సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు.

రైతులు లో-వోల్టేజ్‌తో మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్న సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని హరీశ్‌రావు తెలిపారు. నంగునూరు మండలంలోనే ఈ వారంలో 41 ట్రాన్స్‌ఫార్మర్లు, 100 నుంచి 200 మోటార్లు కాలిపోయాయని పేర్కొన్నారు. పాలమాకులలో మూడు రోజుల క్రితం కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ ఇంకా మార్చలేదని రైతులు చెప్పారన్నారు. అంక్షాపూర్‌లో ఓ రైతుకు చెందిన 8 ఎకరాల పంట విద్యుత్ లేక ఎండిపోతోందని తెలిపారు. మోటార్ కాలిపోతే మరమ్మతులకు రూ.10 వేల వరకు ఖర్చవుతోందన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రిజర్వ్ ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉంచి వెంటనే మార్పులు చేసేవారని, ప్రస్తుతం మూడు రోజుల వరకు రైతులు ఎదురు చూడాల్సి వస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయని, డీడీ చార్జీని రూ.4,500 నుంచి రూ.9,000కు పెంచినా కనెక్షన్లు ఇవ్వడం లేదని విమర్శించారు.

సింగరేణి జైపూర్ ప్లాంట్ నుంచి 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు కేటాయించే ప్రతిపాదనపైనా ఆయన ప్రశ్నించారు. రైతులు విద్యుత్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో రాష్ట్రంలో ఉత్పత్తయ్యే విద్యుత్‌ను ఇతర రాష్ట్రానికి ఇవ్వడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## దర్గపల్లిలో ఘనంగా పోషణ మాసం



నంగునూరు, అక్టోబర్ 1 (జనంసాక్షి): దర్గపల్లి అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన, బాలింతలకు శ్రీమంతం కార్యక్రమాలు చేపట్టారు. సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. ఏసీడీపీఓ హరిత మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రజిత, అంగన్వాడీ టీచర్ సరిత, పంచాయతీ సిబ్బంది, హెచ్‌ఎం, మహిళలు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌పేటలో గాంధీ విగ్రహం ధ్వంసం

### ప్రజాస్వామ్యంలో చీకటి రోజు: సర్పంచ్ చేర్యాల వాణి-రాధాకృష్ణ





నంగునూరు, అక్టోబర్ 1(జనంసాక్షి): నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలోని హైస్కూల్ సమీపంలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం పట్ల సర్పంచ్ చేర్యాల వాణి-రాధాకృష్ణ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గాంధీ విగ్రహం చేయి విరిగిపోయిన ఘటన తీవ్రంగా బాధ కలిగిస్తోందని సర్పంచ్ అన్నారు. గాంధీ విగ్రహం కేవలం విగ్రహం కాదని, అహింస, సత్యం, దేశభక్తి, స్వాతంత్ర్య పోరాటానికి ప్రతీక అని, అలాంటి మహనీయుడి విగ్రహానికి నష్టం జరగడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. ఇది ఎలా జరిగింది? ఎవరి నిర్లక్ష్యం వల్ల జరిగింది? ఉద్దేశపూర్వకంగా జరిగిందా? అనే కోణంలో పూర్తి స్థాయిలో విచారణ జరిపి, నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో వార్డు సభ్యులు ముంద్రాతి లింగం, మేడోజు మహేష్, ఆకుబత్తిని నాగార్జున, ఐలయ్య, గ్రామ యువకులు పోలోజు సాగర్, కస్తూరి పల్లి భాస్కర్, మాలమంగలి మల్లేశం, భద్రయ్య, ఎల్లయ్య, ఎల సాయిబాబు మరియు గ్రామస్తులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## స్వచ్ఛతకు శ్రమదానం.. సఫాయి మిత్రలకు భద్రతా భరోసా!

- పారిశుద్ధ్య కార్మికులకు బ్యాంకింగ్ సేవలు, బీమా పథకాలపై అవగాహన










వనపర్తి, అక్టోబర్ 1 (జనంసాక్షి): సమాజ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమని ఎల్‌డీఎం శివకుమార్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం వనపర్తిలో శ్రమదానం, సఫాయి మిత్ర సురక్ష శిబిర్ నిర్వహించారు.

కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనుక ఉన్న బీసీ బాలుర వసతి గృహం ప్రాంగణంలో లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో, బీసీ సంక్షేమ శాఖ సహకారంతో శ్రమదానం చేపట్టారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది కలిసి హాస్టల్ పరిసరాల్లో చెత్తను తొలగించి, డ్రైనేజీ కాలువలను శుభ్రం చేశారు.

అనంతరం వనపర్తి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్ల సమక్షంలో సఫాయి మిత్ర సురక్ష శిబిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ, భద్రతా చర్యలు, ఆర్థిక అక్షరాస్యత, సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కల్పించారు.

యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ లోకేష్ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, జనధన్ ఖాతాలు, పొదుపు ఖాతాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవల ప్రయోజనాలను వివరించారు. బ్యాంకింగ్ సేవలను వినియోగించుకొని ఆర్థిక భద్రత పొందాలని అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐడీఓసీ బ్రాంచ్ మేనేజర్ వినయ్ కుమార్, ఏఎల్‌డీఎం సాయికుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి పరిమళ, మున్సిపల్ సిబ్బంది, సి.ఎల్.ఎఫ్. సిబ్బంది, ఎఫ్.ఎల్.సి. కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### ఉదండపూర్ ఆర్‌అండ్‌ఆర్

## సమస్యల పరిష్కారానికి చర్యలు

**15 రోజుల్లో సమస్యల పరిష్కారానికి కృషి**



ఆర్‌అండ్‌ఆర్ సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగంతో కలిసి పనిచేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. సర్పంచులు గ్రామసభలు త్వరగా నిర్వహించి 15 రోజుల్లో సాధ్యమైనంత వరకు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్లాట్ల కేటాయింపు, పెండింగ్ కేసులు, శ్మశానవాటిక, ఖబరస్తాన్, ఫంక్షన్‌హాళ్లు, రహదారుల వంటి మౌలిక వసతులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపుపై సంబంధిత శాఖతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల పూర్తి జాబితా సిద్ధం చేసి ప్రతి కేసును పరిశీలించాలని అధికారులను కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, ఆర్డీఓ నవీన్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మెదక్ అగ్నిమాపక శాఖ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి



తాము ఇంతకుముందు అగ్నిమాపక శాఖలో విధులు నిర్వహించి నప్పటికీ, తమకు రావాల్సిన వేతనాలు పూర్తిస్థాయిలో అందలేదని ఉద్యోగులు తెలిపారు. కంటిన్యూషన్ ఆర్డర్లు లేకపోవడంతో ఉపాధి కోల్పోయి, కుటుంబాలను పోషించేందుకు కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.

2024-26 సంవత్సరానికి సంబంధించిన తెలంగాణ ఆర్థిక శాఖ నుంచి కంటిన్యూషన్ ఆర్డర్లను వెంటనే జారీ చేయడంతో పాటు, గతంలో విధులు నిర్వహించిన కాలానికి సంబంధించిన పెండింగ్ వేతనాలను కూడా చెల్లించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రోహిత్‌రావును ఉద్యోగులు కోరారు.

తమ సమస్యను ఎమ్మెల్యే సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. తమపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి, కంటిన్యూషన్ ఆర్డర్లు జారీ చేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కోరుతున్నారు.

## ఈత వనాలతో గీత కార్మికులకు శాశ్వత ఉపాధి

- మిషన్ కాకతీయతో నాటిన చెట్లు ఇప్పుడు కల్లు ఇస్తున్నాయి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



నంగునూరు అక్టోబర్ 1 (జనంసాక్షి): ఈత వనాల పెంపకం ద్వారా గీత కార్మికులకు శాశ్వత ఉపాధి లభించడంతో పాటు చెరువు కట్టలకు రక్షణ కలుగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అక్కెనపల్లి గ్రామంలో నిర్వహించిన ఈత వనాల పెంపకం కార్యక్రమంలో ఆయన పాల్గొని 500 ఈత మొక్కలను నాటారు.

# ఓటర్ల ఇళ్ల వద్దే ఎస్ఐఆర్ ప్రక్రియ

## నోటీసులు, పత్రాల స్వీకరణ అక్కడే చేపట్టాలి : కలెక్టర్ ఆదర్శ్ సురభి







**వనపర్తి, అక్టోబర్ 1 (జనంసాక్షి):** ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎస్ఐఆర్-2026 ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం ఎస్ఐఆర్-2026, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఈఓ పి.సుదర్శన్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి.వినోద్‌కుమార్ పాల్గొన్నారు.
ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బీఎల్ఓలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు అవసరమైన పత్రాలను అక్కడే స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లను విచారణ కోసం కార్యాలయాలకు పిలవకుండా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఆన్‌లైన్ ద్వారా విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఫారం-6 దరఖాస్తుల సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు.
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపట్టాలని సీఈఓ సూచించారు. 31.10.2023 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హులు, సంబంధిత నియోజకవర్గానికి చెందినవారైతే ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత నమోదుకు 01.11.2026ను అర్హత తేదీగా పరిగణించాలని సూచించారు.
అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ నోటీసులను వేగంగా పరిష్కరించడంతో పాటు ఫారం-6, 7, 8కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధులు కుటుంబానికి మూలస్తంభాలు: సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 1 (జనంసాక్షి):** వృద్ధులు కుటుంబాలకు మూలస్తంభాలని, వారి అనుభవం భావితరాలకు మార్గదర్శకమని సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా నారాయణపేట ఆర్డీవో కార్యాలయంలో జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు న్యాయ సేవల పథకం-2016 అమలుపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వృద్ధుల హక్కులు, వారికి అందుతున్న సంక్షేమ, న్యాయ సేవలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ద్వారా పేదలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీలు, బాలలు, దివ్యాంగులు, బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. అర్హులకు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేయడంతో పాటు కోర్టు ఫీజులను కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రాజీకి వీలున్న కేసులను లోక్ అదాలత్ ద్వారా త్వరగా, ఉచితంగా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. నారాయణపేటలోని లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు న్యాయ సహాయం, సంరక్షణ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆస్తి వివాదాలు, పిల్లల వేధింపులు, భరణం తదితర సమస్యలపై ప్యానెల్ న్యాయవాది లేదా పారా లీగల్ వాలంటీర్‌ను సంప్రదించవచ్చన్నారు. సమస్యను తెల్లకాగితంపై రాసి ఆధార్ వంటి వయస్సు ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం వృద్ధులకు న్యాయ అవగాహన శిబిరంతో పాటు ఆరోగ్య, వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్, ఆర్డీవో రమేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మీపతి గౌడ్, క్రాంతి, డీఎంహెచ్‌వో సిద్దప్ప, వైద్యులు, సీనియర్ సిటిజన్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సాగుకు విద్యుత్ భరోసా

- బాలానగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ!



**బాలానగర్, అక్టోబర్ 1 (జనంసాక్షి):**
వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. బాలానగర్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో రైతుల అవసరాలకు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగునీటికి నిరంతర విద్యుత్ కీలకమన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, మరమ్మతులకు గురికావడం వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే పరిష్కరించేలా అధికారులకు సూచిస్తున్నామన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా సజావుగా కొనసాగేందుకు ట్రాన్స్‌ఫార్మర్ల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులోకి తీసుకురావడంపై రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# విమానాశ్రయానికి సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

- గౌడ సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్



**మక్తల్, అక్టోబర్ 1 (జనంసాక్షి):** వరంగల్ మామునూరు విమానాశ్రయానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ కోరారు. తెలంగాణ పౌరుషాన్ని చాటిన బహుజన వీరుడు పాపన్న గౌడ్ అని తెలిపారు. గౌడలకే కాకుండా అన్ని వర్గాల్లో పోరాట స్ఫూర్తిని నింపి గోల్కొండ కోటను కైవసం చేసుకున్న ధైర్యశాలి అని పేర్కొన్నారు. వరంగల్ సమీపంలోని కైలాసపూర్ ఆయన జన్మస్థలమని తెలిపారు. విమానాశ్రయానికి పాపన్న పేరు పెట్టడం ద్వారా ఆయన జీవితం, సేవలు, త్యాగాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించినట్లవుతుందని అన్నారు.

# రోస్టర్ సవరణ సాధన కోసం వాల్ పోస్టర్ విడుదల



**మాగనూర్, (జనంసాక్షి):** రోస్టర్ సవరణ సాధనకై అక్టోబర్ 4న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాగనూర్ మండల కేంద్రంలో మాల సంఘాల నేతలు వాల్ పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అనంతరం రోస్టర్ విధానం ద్వారా ఆయా సామాజిక వర్గాలకు రిజర్వేషన్ ఫలాలను అందిస్తామని ప్రభుత్వం ప్రజలను నమ్మించి అశాస్త్రీయ పద్ధతిలో రోస్టర్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రోస్టర్ విధానాలు అమలు చేయడంలో ప్రభుత్వం దగ్గర విధివిధానాలు రూపకల్పన లేకపోవడంతో ఇష్టానుసారంగా రిజర్వేషన్లను రోస్టర్ విభాగం పేరుతో గ్రూప్ త్రీ లో ఉన్న మాల,మాల 28 ఉప కులాలకు చెందిన విద్యార్థి, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. రిజర్వేషన్ అమలు తర్వాత వచ్చిన ఏ నోటిఫికేషన్లలో కూడా గ్రూప్ త్రీ సామాజిక వర్గాలకు ఒక పోస్ట్ కూడా కేటాయించకపోవడం ఎంతవరకు న్యాయమని మండిపడ్డారు. ముఖ్యంగా 15% రిజర్వేషన్ అనే పద్ధతిని ప్రభుత్వాలు కొనసాగించడం లేదన్నారు. ఓపెన్ క్యాటగిరి పేరుతో ఎన్ని పోస్టులు ఉన్నా కూడా అందులో సగం పోస్టులు ఓపెన్ క్యాటగిరి పేరుతో పక్కకు పెట్టి రిజర్వేషన్ కేటగిరీలకు సంబంధించిన వారికి జీరో పర్సెంట్ రిజర్వేషన్ అమలు చేసి మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. రోస్టర్ సవరణ చేసి మాలలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు నారాయణ,ఎస్. ఆంజనేయులు, బాల్ దాస్ వేణు, సగరం మారెప్ప, రాఘవేంద్ర, మహేష్, రాజు, శ్రీను,బ్యాగరి నరసింహులు,కథలప్ప, మధు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారివెల్లి గ్రాస్తునికి ఎక్షలెన్సీ అవార్డు

- విధి నిర్వహణలో ప్రతిభ.. బాలానగర్ యువకుడు మహేష్‌కు ఎక్సలెన్సీ అవార్డు!

**బాలానగర్, అక్టోబర్ 1 (జనంసాక్షి):** బాలానగర్ మండలం చిన్నరేవల్లి గ్రామానికి చెందిన ఉల్కుందకార్ మహేష్ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ రాణిగంజ్‌లోని ఎస్పీఎఫ్ పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహేష్‌కు ఆయన సేవలను గుర్తిస్తూ బుధవారం అదనపు డీజీపీ స్వాతి లక్రా ఎక్సలెన్సీ అవార్డును అందజేసి అభినందించారు. విధి నిర్వహణలో అంకితభావం, బాధ్యతాయుతంగా సేవలందించినందుకు మహేష్‌కు ఈ అవార్డు దక్కినట్లు తెలుస్తోంది. అవార్డు అందుకున్న మహేష్‌ను పలువురు పోలీసు అధికారులు, సహచరులు, స్నేహితులు అభినందించారు. చిన్నరేవల్లి గ్రామానికి చెందిన మహేష్ పోలీసు శాఖలో ఉత్తమ ప్రతిభ కనబర్చి అవార్డు అందుకోవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని ఉన్నత అవార్డులు, పదోన్నతులు అందుకోవాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేత



**వీపనగండ్ల, అక్టోబర్ 2 (జనంసాక్షి):** గోపాల్దిన్నె గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సర్పంచ్ దొడ్ల కవిత, ఎంపీడీవో నరసింహులు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఇళ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోని గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే ఇళ్ల నిర్మాణం చేపట్టి అప్పులపాలు కాకుండా జాగ్రత్తపడాలని సూచించారు. కార్యక్రమంలో బుజాల బాల్‌రెడ్డి, డి.బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటయ్య, అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఇద్దరు విద్యార్థినుల ఎంపిక



**తెలకపల్లి, అక్టోబర్ 1 (జనంసాక్షి):**
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సెప్టెంబర్ 30న నిర్వహించిన హ్యాండ్‌బాల్ సెలక్షన్స్‌లో మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శివప్రసాద్ గురువారం తెలిపారు. అండర్-14, అండర్-17 బాలికల విభాగాల్లో నిర్వహించిన ఎంపికల్లో పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అండర్-14 బాలికల విభాగంలో ఏ. రిత్విక, అండర్-17 విభాగంలో పి. హర్షిత రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శివప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయురాలు గణేశ్వరితో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థినుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయులను, క్రీడా ఉపాధ్యాయురాలిని గ్రామస్తులు అభినందించారు.

వెలగని ఆకాశ దీపాలు...

## రోడ్డు దాటాలంటే భయం భయం



**రాజాపూర్, అక్టోబర్ 1(జనంసాక్షి):** మండల పరిధిలోని రంగారెడ్డి గూడ గ్రామ జాతీయ రహదారి 44 పై ఆకాశ దీపాలు వెలుగక పోవడంతో, రోడ్డు దాటాలంటే ప్రజలు భయపడుతున్నారు.నిత్యం దాదాపు 10 గ్రామాల ప్రజలు ఈ కూడలిలో అటుఇటు వెలుతం టారు. రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై వేగంగా వాహనాలు వెళు తుంటాయి. ఈ చీకటి లో బాటసారులు రోడ్డు దాటాలంటే ఇబ్బంది పడుతున్నారు. హైవే అథారిటీ అధికారులు జాతీయ రహదారి పై ఉన్న గ్రామాల కూడల్లో ఆకాశ దీపాలు వెలిగించడంలో సమస్యలు రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రంలో బీజేపీ గాలి వీస్తోంది..

• ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం తథ్యం- గువ్వల బాలరాజు



**గద్వాల, అక్టోబర్ 10 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తు తం బీజేపీ గాలి వీస్తోందని, రాబో యే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజ యం ఖాయమని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. గద్వాలలోని డీకే బంగ్లా లో గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యం లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గువ్వల బాలరాజు మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా శ్రమించి, అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకు రాలు డీకే స్నిగ్ధ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత

• స్థానిక ఎస్సై యం.రమేష్



**తెలకపల్లి, అక్టోబర్ 1 (జనంసాక్షి):** అనుమతులు లేకుండా ఇసుక తర లిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టు కున్నారు. ఎస్సై ఎం. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. రామగిరి నుంచి మండల కేంద్రానికి ఇసుక తరలి స్తున్న టీఎస్31-టీవీ 5142 నంబర్ ట్రాక్టర్‌ను పట్టుకుని స్వాధీనం చేసు కున్నారు. కేసు నమోదు చేసి, జరిమానా విధించేందుకు తదుపరి చర్యల కోసం తహసీల్దార్‌కు అప్పగించారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



**వనపర్తి, అక్టోబర్ 1 (జనంసాక్షి):** జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా 'డిమాండ్స్ డే' నిర్వహించనున్నట్లు తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు చీర్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నరసింహరాజ్ తెలిపారు. IJU పిలుపుతో జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపడతామన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్, ఎమ్మెల్యేకు అందజేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఎంపీ డీకే అరుణ సమక్షంలో చేరికలు..



**మల్దకల్, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మండలంలోని వివిధ పార్టీలకు చెందిన యువ కులు, పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. ఎంపీ డీకే అరుణ జూబ్లీహిల్స్ నివాసంలో గురువారం వివిధ పార్టీలలో నుంచి బీజేపీలో చేరిన యువకులకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నరేంద్రమోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వికసిత్ భారత్‌లో భాగ స్వామ్యం అయ్యేందుకు యువత బీజేపీలో చేరడం ఆనందంగా ఉందని ఎంపీ డీకే అరుణ అన్నారు. భవిష్యత్‌లో పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల అధ్యక్షుడుతిరుపతి రెడ్డి, సద్దలోని పల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్‌పై విద్యార్థులకు పోటీలు



**తెలకపల్లి, అక్టోబర్ 1 (జనంసాక్షి):** బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు 'వికసిత్ భారత్' అంశంపై చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. దేశాభివృద్ధి, వికసిత్ భారత్ లక్ష్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు వారి సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు మందా చిన్నారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో రమణారెడ్డి, సూర్య భాస్కర్ గౌడ్, రాజు, మధుసూదన్ గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

## సామరస్యంగా పరిష్కరించుకోవాలి: ఎంపీ డీకే అరుణ



**జద్చర్ల, అక్టోబరు 1 (జనంసాక్షి):** జద్చర్ల కావేరమ్మపేటలోని ఎంబీ మెడికల్ హాస్పిటల్ కూల్చివేత ప్రాంతాన్ని ఎంపీ డీకే అరుణ గురువారం పరిశీలించి, బాధితురాలు డాక్టర్ అనురాధను పరామర్శించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఈ స్థలం బ్యాంక్ వేలంలో ఉండగా, తక్కువ ధరకు వేలం వేశారని డాక్టర్ అనురాధ 2019 నుంచి కోర్టులో పోరాడుతున్నారని, కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ ఆమె పొజిషన్‌లో లేరని తప్పు దోవ పట్టించి కూల్చివేతలు చేపట్టడం సరి కాదన్నారు. ఒంటరి మహిళను కట్టుబట్టలతో రోడ్డున పడేయడం దారుణమని, సమాచా రం అందగానే ఎస్పీతో మాట్లాడి కూల్చివేత లను నిలిపివేయించినట్లు చెప్పారు. బాధి తులు డయల్ 100కి కాల్ చేసినా పోలీసు లు ఆలస్యంగా రావడం శోచనీయమన్నారు. ఈ విషయాన్ని సీఎం, కలెక్టర్, ఎస్పీల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ప్రైవేటు వ్యక్తులను తక్షణమే పంపించాలని, కోర్టు తీర్పు వచ్చే వరకు వేచి చూసి సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఎంపీ సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బాధితు లు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం పల్లె దవాఖానా చుట్టూ ముళ్లపొదలు..

• పట్టించుకోని అధికారులు!



**గద్వాల, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మండల పరిధిలోని అనంతపురం గ్రామ పల్లె దవాఖానా చుట్టూ ముళ్ల చెట్లు ఏపుగా పెరిగి దర్శనమిస్తున్నాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి పరిస రాలు పిచ్చిమొక్కలు, ముళ్లపొదలతో అడవిని తలపిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువ య్యారు. అధికారుల అలసత్వానికి అద్దం పడుతున్నాయి. విషసర్పాల భయంతో దవా ఖానా చుట్టూ దట్టంగా పెరిగిన ముళ్లపొద ల్లోంచి ఎప్పుడు ఎలాంటి విషసర్పాలు, కీట కాలు లోపలికి వస్తాయో తెలియక రోగులు, స్థానికులు భయాందోళనలకు గురవు తున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన వైద్య సిబ్బంది, తమ సొంత దవాఖానా ప్రాంగణాన్ని పట్టించుకోకపోవడం వారి బాధ్యతారాహిత్యాన్ని ఎత్తిచూపుతోంది. కరువైన పర్యవేక్షణకు నిత్యం వందలాది మంది పేద రోగులు వచ్చే ఈ పల్లె దవా ఖానా దుస్థితిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించిందనేది స్పష్టమవుతోంది. రోగుల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఈ సమస్యపై ఉన్నతాధికారులు తక్షణమే స్పం దించాలి. దవాఖానా పరిసరాల్లో పేరుకు పోయిన ముళ్లకంచెలను వెంటనే తొలగించి, ఆస్పత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వృద్ధులు, మహిళల అభివృద్ధికి కృషి చేయాలి

• జిల్లా కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 1(జనంసాక్షి):** వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాలు ఆరో గ్యం, ఆర్థికాభివృద్ధితో పాటు నిరంతర విద్యపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. అంతర్జా తీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాల కార్యక్రమం నిర్వహించారు.వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పొదుపు అలవాటును కొనసాగిస్తూ, సంఘాల ద్వారా ఆర్థికాభివృద్ధితో పాటు ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, నిరంతర విద్యపై కూడా దృష్టి సారించాలని సూచించారు.మహిళా స్వయం సహాయక సంఘాలు రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

మహిళలు ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ, బ్యాంకు లావాదేవీలు నిర్వహించి, సంఘాలుగా ఏర్పడి తమ అవసరాలకు అనుగుణంగా ఆర్థిక సహాయం పొందుతూ స్వావలంబన దిశగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల విధానం దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని కలెక్టర్ తెలిపారు.ఇతర రాష్ట్రాల మహిళా సంఘాల ప్రతినిధులు తెలంగాణలోని స్వయం సహాయక సంఘాల పనితీరును అధ్యయనం చేసి, వాటి విధానాలను అనుసరిస్తున్నారని వివరించారు.

వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాలు కేవలం పొదుపు,రుణ కార్యకలాపాలకే పరిమితం కాకుండా మహిళలకు పరస్పర సహకారం, ఆత్మీయత, ఆరోగ్యం తదితర అంశాలపై చర్చించుకునే వేదికగా కూడా ఉపయోగపడాలని కలెక్టర్ సూచించారు.సభ్యులు ఆరోగ్యం, పోషకాహారం, జీవన విధానంపై పరస్పరం అవగాహన కల్పించుకోవడంతో పాటు, తమకు తెలిసిన కుట్లు,అల్లికలు తదితర నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకుని అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా, చురుకుగా నిర్వహించేలా సెర్ప్, డీపీఎం, డీఆర్డీఏ పీడీ, ఏపీఎంలు తదితర అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సంఘాల సభ్యులు సమావేశాల్లో చురుకుగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా మొదటి ఆరు నెలల్లో సభ్యుల క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంచితే సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.వయస్సు పెరిగిన తర్వాత చదువు అవసరం లేదనే భావనను విడనాడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కొత్త విషయాలను నేర్చుకోవడానికి వయస్సు ఎప్పుడూ అడ్డంకి కాదని, ప్రతి ఒక్కరూ జీవితాంతం విద్యార్థులుగా ఉండాలని అన్నారు. నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడం ద్వారా మానసిక చురుకుదనం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు.వృద్ధుల మహిళలు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే పరీక్షల్లో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు. పరీక్షలంటే భయపడాల్సిన అవసరం లేదని, సాధారణ స్థాయిలో నిర్వహించే ఈ పరీక్షల్లో ప్రతి ఒక్కరూ ధైర్యంగా పాల్గొని తమ అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ, స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో చురుకుగా పాల్గొని సంఘాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా వృద్ధుల దగ్గరకు వెళ్లి వారిని ఎంతో ఆప్యాయంగా పలకరించి, యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.వారందరికీ పింఛన్ వస్తుందా లేదా అని వాకబు చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీవో వెంకట్ రాములు,డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సిద్దప్ప, సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలస్వామి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, కోశాధికారి అంజమ్మ, జోగిని వ్యవస్థ నిర్మూలన సంస్థ సభ్యురాలు హాజమ్మ, డీపీ ఎం లు గోవింద్, మాసన్న, ఆరోగ్య శిబిరం వైద్యులు డాక్టర్ నరసింహ రావు నగరి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్‌ను ఆదర్శ సేవా సంస్థగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 1 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీని ప్రజలకు విస్తృత సేవలు అందించే ఆదర్శ సంస్థగా తీర్చిదిద్దేందుకు వార్షిక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు ప్రియాంక సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన నూతన మేనేజింగ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నూతన చైర్మన్ హరినారాయణ బట్టాడ్, వైస్ చైర్మన్ మదన్‌మోహన్ రెడ్డి, ట్రెజరర్ అనిల్‌కుమార్, ఎస్‌ఎంసీ సభ్యుడు సుదర్శన్‌రెడ్డితో పాటు కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ సహాయం అందించడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని కలెక్టర్ అన్నారు. ఇటీవల జిల్లాలో జరిగిన ఓ ఘటనలో రెడ్‌క్రాస్ వెంటనే స్పందించి సహాయం అందించిందని గుర్తుచేశారు. యువత, విద్యార్థులు, పిల్లలు, ఆరోగ్యం, రక్తదానం తదితర రంగాల్లో సేవలను విస్తరించాలని సూచించారు. సొసైటీకి అవసరమైన భూమి, నిధులు తదితర అంశాల్లో జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని తెలిపారు.

**రక్త బ్యాంకుపై ప్రత్యేక దృష్టి**

జిల్లాలో రక్త బ్యాంకు కార్యకలాపాలను బలోపేతం చేయాలని ప్రియాంక సూచించారు. జీజీహెచ్‌తో సమన్వయం చేసుకుని రక్త సేకరణ, నిల్వ, నిర్వహణపై ప్రణాళిక రూపొందించాలన్నారు. ఏడాదిలో ఎంత రక్తం సేకరించాలి, ఎప్పుడు రక్తదాన శిబిరాలు నిర్వహించాలి అనే అంశాలను ముందుగానే నిర్ణయించుకోవాలని తెలిపారు. ఆసుపత్రి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక రక్త బ్యాంకు ఏర్పాటు లేదా ప్రస్తుత సదుపాయాలను సమర్థంగా వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.




సొసైటీ సభ్యత్వాన్ని పెంచేందుకు యువత, విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్యయాదవ్, వైస్ చైర్‌పర్సన్ మంజుల, సీనియర్ ప్యాట్రన్ కుంభం శివకుమార్‌రెడ్డి, ఎన్నికల అధికారి ప్రసాద్‌రావు, సేవాభారతి సభ్యులు రాందేవ్‌రెడ్డి, నూతన సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## పాలన ముగిసింది..
# ఎన్నికలయ్యే దెప్పుడు?

**తక్షణమే నిధులు కేటాయించి, ఎన్నికలు నిర్వహించాలి**

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆగకుండా ప్రభుత్వం వెంటనే ప్రత్యేక నిధులు కేటాయించి పట్టణంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. అంతేకాకుండా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేసి, త్వరలోనే జడ్చర్ల మున్సిపాలిటీకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని పట్టణ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి...

- **చౌదర్పల్లి సర్పంచ్ అనూష సతీష్‌రెడ్డి**





**మహమ్మదాబాద్,అక్టోబర్ 01(జనంసాక్షి):** గ్రామంలోని ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండేలా గ్రామస్తులంతా బాధ్యత తీసుకోవాలని, చౌదర్పల్లి సర్పంచ్ అనూష సతీష్‌రెడ్డి అన్నారు. మహమ్మదాబాద్ మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులతో కలిసి పచ్చదనం-పరిశుభ్రత' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధులు,కాలనీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ అనూష సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, చెత్త కుండీలో చెత్తను వెయ్యాలన్నారు. అనంతరం మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండకుండా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పరిశుభ్రత కేవలం పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యత కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన గ్రామాన్ని నిర్మించగలమన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు, వార్డ్ మెంబర్లు లలిత, ఆనంద్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో
# అనధికార క్లినిక్‌పై కేసు నమోదు..

**తెల్లాపూర్‌లో బహిర్గతమైన నకిలీ వైద్యుడి వ్యవహారం..**




**రామచంద్రాపురం, అక్టోబర్ 1(జనంసాక్షి):** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా. పి.సౌజన్య, సిబ్బందితో కలిసి తెల్లాపూర్ మేఫెయిర్ రోడ్‌లోని ఓ మెడికల్ క్లినిక్‌ను తనిఖీ చేశారు.

ఈ తనిఖీలలో భాగంగా మిథ్యున్ బాలా (39) ఎలాంటి గుర్తింపు పొందిన వైద్య విద్యార్హత మరియు వైద్య రిజిస్ట్రేషన్ లేకుండానే క్లినిక్ నిర్వహిస్తూ ప్రజలకు చికిత్స అందిస్తూ మోసం చేశాడని అధికారులు గుర్తించారు. సరైన అనుమతులు లేకుండా, పేరు బోర్డు, ప్రిస్క్రిప్షన్ ప్యాడ్ కూడా లేకుండానే వైద్య సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొల్లూరు పోలీస్‌స్టేషన్‌లో సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.






# పోలీస్ ఉద్యోగాలకు నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ

- **జిల్లా ఎస్పీ వినీత్**

**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 1 (జనంసాక్షి):** పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన యువతకు నాణ్యమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు.

ఈ నెల 11న చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఎంట్రన్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు. ఫిజికల్ ఫిట్‌నెస్, రాత పరీక్ష, వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షలపై మార్గదర్శకత్వం, సిలబస్‌పై అవగాహన, మాక్ టెస్టులు, ప్రాక్టీస్ సెషన్లు నిర్వహించనున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని ప్రముఖ కోచింగ్ సంస్థల నుంచి అవసరమైన స్టడీ మెటీరియల్‌ను కూడా అందిస్తామని తెలిపారు.

**ఈ నెల 8లోగా నమోదు**

శిక్షణకు ఆసక్తి ఉన్న యువత QR కోడ్ లేదా గూగుల్ లింక్ ద్వారా ఈ నెల 8లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. బయోడేటా, విద్యార్హతలు తదితర వివరాలను నమోదు చేయాలన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువతకు సరైన శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తే పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించగలరని ఎస్పీ పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో నాణ్యమైన కోచింగ్‌కు దూరమవుతున్న పేద, మధ్యతరగతి యువతకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. పోలీస్ ఉద్యోగం లక్ష్యంగా ఉన్న యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో కష్టపడి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీలు మహేష్, నల్లపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# పి.ఎం. సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **మూడు రోజులు ప్రత్యేక సేవా శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: డిఈ రాజు**



**నారాయణపేట, అక్టోబర్ 1(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని విద్యుత్తు సర్కిల్ కార్యాలయం ఆవరణలో అక్టోబర్ 2 నుండి 4 వరకు మూడు రోజులు పి.ఎం. సూర్య ఘర్ మూఫ్త్ బిజ్లీ యోజన పథకానికి అర్హులైన లబ్ధిదారులు ఈ పథకంలో భాగస్వాములయ్యేందుకు నారాయణపేట జిల్లా కేంద్రంలో మూడు రోజులు సేవా సేతు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక టేక్నికల్ డి.ఈ. రాజు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఈ శిబిరంలో ఆన్లై న్లోనే దరఖాస్తు చేసుకునే వేసులు బాటు కల్పించను న్నారు. నారాయణపేట జిల్లా ప్రజలు , వివిధ మండలాల్లో అర్హులైన లబ్ధిదారులు ఈ శిబిరానికి వచ్చి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డి.ఈ. రాజు నాయక్ కోరారు. ఈ శిబిరంలో సంబంధిత బ్యాంకు అధికా రులు సైతం అందుబాటులో ఉంటారని చెప్పారు. టి.జీ. రేడ్కో తో పాటు భారత ప్రభుత్వ నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఇ) ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో టీజీ రేడ్కో జిల్లా యంత్రాంగం, పరిపాలన విభాగాల అధికారులు, బ్యాంకు అధికారులు ఎంప్యానేల్డ్ వెండర్లతో సమన్వయం చేసుకొని డివిజన్ స్థాయి లో నిర్వహించే సేవా సేతు శిబిరంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కోసం అర్హులైన లబ్ధిదాలను ఎంపిక చేసేందుకు ఈ కార్యక్రమం మూడు రోజు లు కొనసాగుతుందని డి.ఈ. రాజు నాయక్ తెలిపారు. అర్హులైన లబ్ధిదా రులు ఈ శిబిరానికి వచ్చి ఇట్టి అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి రేసులో బంటు విద్యాసాగర్

- **సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి సమష్టి పోరాటం**



**కోహీర్, అక్టోబర్ 1 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్ష పదవికి చింతల్‌గట్టు సర్పంచ్ బంటు విద్యాసాగర్ పోటీకి సిద్ధమయ్యారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. మండలంలోని పలువురు సర్పంచులు తనకు మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీల సమస్యలను సమష్టిగా పరిష్కరించుకునేందుకు సర్పంచ్‌లందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే తన లక్ష్యమన్నారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని విద్యాసాగర్ పేర్కొన్నారు. నిధుల కొరత, పెండింగ్ బిల్లులు, అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.

**సర్పంచ్‌ల సమస్యలపై గళం...** ఫోరం అధ్యక్షుడిగా అవకాశం లభిస్తే ప్రతి గ్రామ పంచాయతీ సమస్యను తెలుసుకుని, సర్పంచ్‌ల అభిప్రాయాలను సమీకరించి ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. పంచా యతీలకు రావాల్సిన నిధులు, అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ బిల్లులు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు.

**గ్రామాల అభివృద్ధే లక్ష్యం...** మండలంలోని అన్ని గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందేలా సర్పంచ్‌లు పరస్పరం సహకరించుకోవాలని కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తనకు మద్దతు ఇస్తున్న సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపిన విద్యాసాగర్, అవకాశం లభిస్తే సమస్యలు,అభివృద్ధికి ప్రాధాన్యంఇస్తానని తెలిపారు.